ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.19.12.2024 సమయం : 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. రాజ్యసభలో ఛైర్మన్ జగదీప్ ధన్కడ్ కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని ఉప అధ్యక్షుడు హరి వంశ్ తిరస్కరించారు.
2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు కొత్త ఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు.
3. 60 ఏళ్లకు పైబడిన వృద్ధ కళాకారులకు, పండితులకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆర్థిక సహాయ పథకం ప్రారంభించిందని కేంద్రం తెలిపింది.
4. అనేక దేశాలతో పోలిస్తే మన దేశ విమాన ఛార్జీలు తక్కువని కేంద్ర విమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మోహోల్ చెప్పారు.

RS-CONFIDENCE MOTION

రాజ్యసభలో, ఛైర్మన్ జగదీప్ ధన్కర్ కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని ఉపాధ్యక్షుడు హరివంశ్ తిరస్కరించారు. సభాధ్యక్షుడు పక్షపాత వైఖరి చూపుతున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష పార్టీలు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఇలా తీర్మానం ప్రవేశపెట్టడం సరైన పద్ధతి కాదని, తీవ్రమైన తప్పిదమని, తొందరపాటు చర్య అని, ఇందువల్ల ఉపరాష్ట్రపతి ప్రతిష్టకు భంగం కలుగుతుందని తన ఆదేశంతో సభ ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు. అంతేకాక రాజ్యాంగ సంస్థలకు నష్టం కలుగుతుందని చెప్పారు. ఉపరాష్ట్రపతి ధన్కర్ కు 60 మందికి పై ప్రతిపక్ష సభ్యులు సంతకం చేశారు.

ఎన్.ఎస్.డి.

REV.AMIT SHAT J&K MEETING

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు కొత్త ఢిల్లీలో ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు. జమ్మూ కాశ్మీర్ లో పరిస్థితి ప్రధానంగా కీలకమైన భద్రతా అంశాలపై ఈ సమావేశంలో మౌలికంగా దృష్టి సారించారు. ఆ రాష్ట్రంలో శాంతి, సుస్థిరతలను పాటించడానికి అవలంబిస్తున్న వ్యూహాలను సమీక్షించడానికి ఈ సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద మోహన్, సైనిక సిబ్బంది ప్రధానాధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది, జాతీయ దర్యాప్తు సంస్థ డైరెక్టర్ జనరల్ సదానంద్ దతే, బి.ఎస్.ఎఫ్ అధిపతి  దల్జీత్ సింగ్ చౌదరి, తదితర ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు.

NSD

RS ARTISTS

60 ఏళ్లకు పైబడిన వృద్ధ కళాకారులకు, పండితులలకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆర్థిక సహాయ పథకం ప్రారంభించిందని కేంద్రం తెలిపింది.  72 వేల రూపాయల లోపు వార్షిక ఆదాయం వున్న వృద్ధ కళాకారులు, పండితులకు నెలకు గరిష్టంగా 6 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ రాజ్యసభలో ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం చెప్పారు. కళలు, సాహిత్య రంగంలో విశిష్ట కృషి చేసిన వారికి ఈ ఆర్థిక సహాయం అందించనున్నట్లు చెప్పారు. లబ్దిదారు మరణిస్తే వారి భార్యా లేదా భర్తకు ఈ ఆర్థిక సహాయం వర్తిస్తుందని చెప్పారు.

NSD

RS-ASI

కాగా, దేశంలో  3 వేల 698 కేంద్ర రక్షిత ప్రాచీన కట్టడాలు, ప్రదేశాలు భారత పురావస్తు శాఖ రక్షణలో ఉన్నాయని కేంద్రం తెలిపింది. రాజ్యసభలో ఈరోజు ఒక ప్రశ్నకు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సమాధానం చెబుతూ... భారత పురావస్తు శాఖ పరిరక్షణ, పునరుద్ధరణ, నిర్వహణ, అభివృద్ధి పనులు చేపడుతుందని అన్నారు. 1958 ప్రాచీన కట్టడాలు, పురావస్తు స్థలాల పరిరక్షణ, నిబంధనల, జాతీయ విధానం ప్రకారం భారత పురావస్తు శాఖ చర్యలు చేపడుతుందని తెలిపారు.

NSD

LS - GREEN HIGHWAYS

2015 హరిత జాతీయ రహదారుల విధానం ప్రకారం, జాతీయ రహదారుల పచ్చదనం ప్రాజెక్టులను చేపట్టిన్నట్టు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి చెప్పారు. ఇప్పటి

వరకు 62 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులపై మొక్కల పెంపకం పనులు పూర్తయినట్టు ఈరోజు లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా గడ్కరి చెప్పారు. ప్రాజెక్టుల విస్తృతి, పొడవును బట్టి ఉపాధి అవకాశాల కల్పన సంఖ్య ఆధారపడి వుంటుందని గడ్కరి వివరించారు. మొక్కల పెంపకం, నర్సరి అభివృద్ధి, నిర్వహణ, తత్ సంబంధిత కార్యకలాపాల రంగాలలో తగినన్ని ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఈ హరిత జాతీయ రహదారి విధానం దోహదపడుతుందన్నారు. అలాగే గ్రామీణ ప్రజలు, ముఖ్యంగా స్వయం సహాయ సంఘాల మహిళలు, పేదలకు ఉపయోగ పడుతుందని గడ్కరి వివరించారు.

ఎన్.ఎస్.డి.

REV BJP – CONGRESS

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధి పార్లమెంట్ భవనం ప్రాంగణంలో ఎన్.డి.ఏ ఎంపీల పట్ల దురుసుగా ప్రవర్తించారని బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆరోపించారు. ఈరోజు ఆయన పార్టీ ప్రధాన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... ప్రతిపక్ష నేత వల్ల ఇద్దరు బిజెపి ఎంపీలు గాయపడ్డారని చెప్పారు. బిజెపి ఎంపీ ప్రతాప్ సారంగి తీవ్రంగా గాయపడటంతో ఆయనను ఆసుపత్రిలో చేర్పించినట్టు చెపాపరు. ఇది దుష్ ప్రవర్తనని, దీనిని సభ్య సమాజం ఆమోదించదని చౌహాన్ అన్నారు. ఆదివాసి పార్లమెంట్ సభ్యురాలు ఫాంగ్నన్ కోనియాక్ పట్ల మర్యాదగా ప్రవర్తించకపోవడంతో ఆమె రాజ్యసభ అధ్యక్షుడికి ఫిర్యాదు చేశారని కేంద్రమంత్రి చెప్పారు. ఇలా ఉండగా, అదానీ గ్రూప్ పై అవినీతి ఆరోపణలు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పై హోంమంత్రి వ్యాఖ్యలు, తదితర అంశాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి భారతీయ జనతాపార్టీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. తనపై చేస్తున్న ఆరోపణల గురించి రాహుల్ గాంధీ

మాట్లాడుతూ... పార్లమెంట్ భవనం ప్రవేశ ద్వారం వద్ద నిలబడిన బిజెపి ఎంపీలు తాను భవనంలోకి వెళ్ళకుండా అడ్డుకున్నారని ఆరోపించారు.

NSD

BJP – CONGRESS

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధిపై బిజెపి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పార్లమెంటు భవనంలో ఈరోజు జరిగిన నిరసనలో ఇద్దరు ఎంపీలపై జరిగిన దాడిలో వారు గాయపడటానికి రాహుల్ గాంధీయే కారణమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు అనురాగ్ ఠాకూర్ మీడియాకు తెలిపారు. పార్లమెంటు వీధి పోలీస్ స్టేషన్ సమర్పించిన ఫిర్యాదులో ఈ సంఘటన వివరాలు వ్రాశామని ఆయన తెలిపారు. పార్లమెంటు వెలుపల ఎన్.డి.ఏ ఎంపీలు శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పుడు ఈ ఘటన జరిగిందని ఠాకూర్ చెప్పారు. పార్లమెంటులోకి ప్రవేశించడానికి ఉద్దేశించిన మార్గంలో లోపలికి రావాలని భద్రతా సిబ్బంది చెప్పగా, రాహుల్ గాంధి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రత్యేక మార్గంలో నడవలేదని అనురాగ్ ఠాకూర్ చెప్పారు.

ఎన్.ఎస్.డి.

LS-AIRFARE

అనేక దేశాలతో పోలిస్తే మన దేశంలో విమాన ఛార్జీలు తక్కువని కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ చెప్పారు. లోక్ సభలో ఈరోజు ఒక ప్రశ్నకు మోహోల్ సమాధానం చెబుతూ... పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ లో ఏర్పాటు చేసిన ఛార్జీల పర్యవేక్షణ విభాగం టి.ఎమ్.యు దేశంలో, విదేశాల్లోని వివిధ మార్గాల్లో అందుబాటులో వున్న విమాన ఛార్జీలను సరిపోల్చి విశ్లేషిస్తోందని తెలిపారు. ఈ విశ్లేషణ ప్రకారం విదేశీ

విమానాల ఛార్జీలతో పోలిస్తే మన దేశ విమానాల ఛార్జీలు కిలోమీటర్ కు చాలా తక్కువుగా అందుబాటులో వున్నాయని చెప్పారు. 2023తో పోలిస్తే 2024లో విమాన ఛార్జీలు సరళించినట్టు తెలిపారు.

NSD

LS-BIOFUEL

2023 ఏప్రిల్ 1వ తేదీ నుంచి మార్కెట్ లోకి వచ్చిన వాహనాలను ఈటు మెటీరియల్ నిబంధన ప్రకారం తయారు చేశారని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిక్ గడ్కరి లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రస్తుత ఆర్ధిక సంవత్సరం మూడవ త్రైమాసికం నుంచి మార్కెట్ లోకి ఫ్లెక్స్ ఫ్యూయల్ వెహికిల్స్ అంటే ఎఫ్.ఎఫ్.ఏ ద్విచక్ర వాహనాలను మార్కెట్ లో ప్రవేశపెట్టడానికి ఆటో మొబైల్ పరిశ్రమ సంసిద్ధంగా వుందని అన్నారు. కొన్ని ఆటో మొబైల్ తయారు సంస్థలు ఇప్పటికే ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలను తయారు చేస్తున్నట్టు ప్రకటించాయని తెలిపారు. 2025-26 ఆర్ధిక సంవత్సరం నుంచి కార్లను ప్రవేశపెట్టడానికి ఆటో మొబైల్ పరిశ్రమ సంసిద్ధంగా వుందని చెప్పారు. ప్రభుత్వం జీవ ఇంధనాన్ని విస్తృత లక్ష్యంతో ప్రోత్సహిస్తోందని, ఇందువల్ల దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుందని, ఉపాధి కల్పన జరుగుతుందని, రైతులకు గిట్టుబాటు ధరలు లభిస్తాయని, పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, వ్యర్థ పదార్థాల ఉత్తమ నిర్వహణ సాధనాలు అమల్లోకి వస్తాయని గడ్కరి సభలో తెలిపారు.

NSD

HEALTH

దేశ జనాభా అవసరాలు, సుస్థిర ప్రగతి దృష్ట్యా ఆరోగ్యం, విద్యా రంగాలకు ఎక్కువ కేటాయింపులు జరపవలసిన అవసరం వుందని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల

శ్రీవాస్తవ అన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు ఏర్పాటైన వార్షిక ఆరోగ్య సదస్సులో ఆమె ప్రసంగిస్తూ, ప్రజలకు వారి స్తోమతకు అనుగుణంగా ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా రూపొందడానికి ఆరోగ్యరంగం కీలకమైన రంగంగా దోహదపడుతుందని అంటూ మంత్రి, క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్య సాధన కోసం తమ వంతు సహకారం అందించాలని పారిశ్రామికవేత్తలను కోరారు.

NSD

DETAILED STOCKS

బొంబాయి స్టాక్ ఎక్స్చేంజ్ సూచి సెన్సెక్స్ ఈరోజు 964 పాయింట్లు కోల్పోయి, 79 వేల 218 పాయింట్ల వద్ద ముగియగా, జాతీయ స్టాక్ ఎక్స్చేంజ్ నిఫ్టీ 50 పాయింట్లు కోల్పోయి, 23 వేల 951 పాయింట్ల వద్ద లావాదేవీలు ముగించింది. దీంతో 30 కంపెనీలకు గాను, 20 కంపెనీల షేర్లు పడిపోయాయి.

NSD

CASE

తెలంగాణ మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామారావుపై అవినీతి నిరోధక శాఖ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఆయనతో పాటు ఐఏఎస్ అధికారి హెచ్.ఎమ్.డి.ఏ కమిషనర్ అరవింద్ కుమార్, అప్పటి హెచ్.ఎం.డి.ఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి పైనా కేసు నమోదు అయింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో నిధుల బదిలీకి సంబంధించి ఈ కేసు నమోదైంది. ఈ కేసులో ఏ1గా తారక రామారావు పేరును ఏసీబీ అధికారులు చేర్చారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల/PN

BDL

హైదరాబాద్ భారత్ డైనమిక్స్ లిమిటెడ్ – బి.డి.ఎల్ లో ఆర్థిక వ్యవహారాల డైరెక్టర్ గా జి.గాయత్రి ప్రసాద్ నిన్న పదవీ బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన ఆర్థిక వ్యవహారాల జనరల్ మేనేజర్ గా సేవలందించారు. నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి వాణిజ్య శాస్త్రంలో పట్టభద్రులైన ప్రసాద్ 1997 నుంచి వివిధ హోదాల్లో సేవలందిస్తున్నారు.

PN

REV BJP - CONGRESS

Bharatiya Janata Party today accused Senior Congress Leader Rahul Gandhi for misbehaving with NDA MPs in the Parliament House Complex. Addressing a Press Conference at Party Headquarters, Senior Party Leader and Union Minister Shivraj Singh Chouhan alleged that two BJP MPs got injured by the Leader of Opposition in Lok Sabha Rahul Gandhi. He added that BJP MP Pratap Sarangi was seriosuly injured and admitted in the hospital. Mr Singh said that Party's another MP Mukesh Rajput was also injured. He said, it was an indecent act that a civilized society cannot accept. The Minister said, Tribal MP Phangnon Konyak was treated inappropriately and she has complained about it to the Chairman of the Rajya Sabha.

(BYTE-SHIVRAJ SINGH CHOUHAN)

Congress MP Rahul Gandhi alleged that the BJP is trying to divert the attention from the issues like alleged bribery charges against Adani group and Home Minister remarks on Dr B R Ambedkar. On the allegations leveled against him for misbehaving with the MPs, Mr Gandhi said, BJP MPs were standing in front of the entrance of the Parliament House and they did not allow him to enter the House.

(Byte - Rahul Gandhi)

LS - BIOFUEL

Minister of Road Transport and Highways Nitin Gadkari has said that from 1st April 2023 onwards, vehicles introduced in the market have been made E20 material compliant. In a reply in the Lok Sabha today, Mr Gadkari said, Automobile Industry is ready with two

wheeler Flex Fuel Vehicles FFV for the introduction in the market from 3rd Quarter of the current financial year. He said, some of the automobile manufacturers have already announced the flex fuel vehicle and others are getting it ready. The Minister said, for four wheelers, the automobile industry has committed for introduction in the Financial Year 2025-26. Accordingly, 11 units of Two-wheeler FFV manufactured by seven Original Equipment Manufacturers OEMs, five units of four-wheelers from five OEMs and one unit of three-wheeler from one OEM are being displayed in the upcoming Bharat Mobility Global Expo 2025.

Mr Gadkari said, Government is promoting biofuels with the broader objectives of reducing import dependency, generating employment, providing better remuneration to farmers, for associated environmental benefits and promoting better waste management practices. He said, to promote the use of biofuels across the country various programmes such as Ethanol Blended Petrol Programme, wherein Oil Marketing Companies OMCs sell petrol blended with ethanol, Biodiesel blending programme wherein biodiesel is blended with diesel and Sustainable Alternative towards Affordable Transportation SATAT initiative wherein Compressed Bio Gas is marketed along with Compressed Natural Gas CNG have been taken up. The Minister said, during the last ten years, ethanol blending in petrol by Public Sector OMCs has resulted in approximate savings of more than One lakh eight thousand 655 crore rupees of foreign exchange as on 30th September this year and net $CO_2$ emissions reduction of about 557 lakh metric tonnes. He said, during the period of 2014 to 2024 ethanol blending percentage rose from 1.53 per cent in Ethanol Supply Year ESY 2013-14 to 14.6 per cent in ESY 2023-24. Mr Gadkari said, to facilitate the development of Motor Vehicles running on non-fossil fuels like Bio-CNG and Biofuels, the Government has notified mass emission standards in respect of blends of ethanol with gasoline, flex-fuel, Biodiesel, Bio-CNG, blends of Methanol with gasoline and dual fuel.

**LS - GREEN HIGHWAYS**

Minister of Road Transport and Highways Nitin Gadkari has said that as per Green Highways Policy 2015, all the National Highways Projects are taken up for greening. He said, so far, plantation work in over 62 thousand Kilometres of National Highways have been taken up. In a reply in the Lok Sabha today, Mr Gadkari said, while the exact number of employment opportunities generated may vary depending on the scope and scale of the projects, the Green Highways Policy leads to creation of substantial number of direct and indirect jobs in the fields of plantation, nursery development, maintenance and associated activities. He said, these opportunities primarily benefit rural communities, including women and marginalized groups engaged through Self Help Groups, National Rural Livelihood Mission and State Rural Livelihood Missions, thus contributing to socio-economic development. The Minister said, over the last five years plantation of over 322 lakh saplings generated approximately 323 lakh man days of employment. He said, the Green Highways Policy 2015 mandates the inclusion of a greening component in all highway

projects. As a result, the fund requirement is integrated into the Detailed Project Reports and Concession Agreements, eliminating the need for a separate fund allocation for this purpose.

RS-CONFIDENCE MOTION

Deputy Chairman Harivansh has dismissed a no-confidence motion moved against the Rajya Sabha Chairman Jagdeep Dhankhar. Opposition parties had moved a no-confidence motion against the Chairman alleging working in a partisan manner. In his ruling Deputy Chairman termed this an act of impropriety, severely flawed, drawn in haste and hurry to mar the reputation of the Vice President Jagdeep Dhankhar. He further said, it was aimed to damage the constitutional institutions. At least 60 opposition members had signed the notice for removal of Vice President Dhankhar from his post on December 10th of this month.

REV. AMIT SHAH-J&K MEETING

Union Home Minister Amit Shah is chairing a high-level security meeting in New Delhi. The meeting will primarily focus on critical security issues, with a special emphasis on the situation in Jammu and Kashmir. Lieutenant Governor of Jammu and Kashmir Manoj Sinha are attending the meeting, which aims to review strategies to ensure peace and stability in Jammu and Kashmir. Union Home Secretary Govind Mohan, Chief of Army Staff General Upendra Dwivedi, National Investigation Agency Director General Sadanand Date, BSF Chief Daljeet Singh Chawdhary among other officers are attending meeting.<<>>